సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం । 12 । నవంబర్ । 2023



మా బతుకులు మారేదెన్నడు ?

పర్మనెంట్ కార్మికులకు దీటుగా పనిచేస్తున్నా కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేవని కాంట్రాక్ట్ కార్మికులు ఆవేదన చెందుతున్నారు. 2లో



క్షణాల్లో ఓటరు గుర్తింపు కార్డు

కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి గుర్తింపు కార్డు గతంలో ఆలస్యమయ్యేది. ఇప్పుడు క్షణాల్లో అందేలా ఈసీ ఏర్పాట్లు చేసింది. 2లో

గరిష్టం / కనిష్టం
33° / 21°

వాతావరణం

జిల్లాలో ఆదివారం పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతాయి. రాత్రికి వాతావరణం చల్లబడుతుంది.

న్యూస్‌రీల్

రామయ్యకు సువర్ణ తులసీ అర్చన



నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి శనివారం సువర్ణ తులసీ అర్చన నిర్వహించారు. తెల్లవారుజామున గర్భగుడిలో స్వామివారికి సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. అనంతరం బేడా మండపంలో కొలువుదీర్చి విశ్వక్సేన పూజ, పుణ్యావాచనం జరిపించారు. అనంతరం స్వామివారికి కంకణధారణ, యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోక్త్రధారణ గావించి నిత్యకల్యాణ ఘట్టాన్ని శాస్త్రోకంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సీఎం సభకు పటిష్ట భద్రత



లక్ష్మీపురంలో సభాస్థలిని పరిశీలిస్తున్న ఏఎస్పీ పరితోష్ పంకజ్

బూర్గంపాడు: మండలంలోని లక్ష్మీపురంలో సోమవారం జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు సభాస్థలిని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ శనివారం పరిశీలించారు. ఏర్పాట్లపై పోలీస్ అధికారులు సూచనలు చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. సభాస్థలి, హెలిప్యాడ్‌ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ రాఘవేంద్రరావు, సీఐ వినయ్, ఎస్సైలు రాజ్‌కుమార్, నాగ బిక్షం పాల్గొన్నారు.

దమ్మపేటలో 'బండి' పరిశీలన..

దమ్మపేట : దమ్మపేటలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారధిరెడ్డి స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి శనివారం పరిశీలించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కార్యకర్తలకు సూచించారు.

కలెక్టర్ దీపావళి శుభాకాంక్షలు

సూపర్‌బజార్(కొత్తగూడెం): జిల్లా ప్రజలకు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ అందరి జీవితాల్లో మరింత వెలుగు నింపాలని ఆకాంక్షించారు. చిన్నారులు బాణసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పెద్దల సమక్షంలో మాత్రమే కాల్చాలని, తక్కువ శబ్దం వచ్చేవి, ప్రమాదం వాటిల్లని బాణసంచా మాత్రమే వినియోగించాలని కోరారు.

దీపావళి.. ఆనంద కేళి..


దీపాల పండుగ దీపావళికి వేళయింది. వేడుకల నిర్వహణకు ఊరూ, వాడ ముస్తాబయ్యాయి. మామిడి తోరణాలు, పూల మాలలతో ఇళ్లను అలంకరించారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా బాణసంచా కాల్చుతూ ఉత్సాహంగా పండుగ జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. మహిళలు ఇళ్లలో దీపాలు వెలిగించేందుకు ఆసక్తి చూపుతారు. ఇందుకోసం ప్రమిదల కొనుగోలుకు పట్టణాలు, మండల కేంద్రాల్లో మార్కెట్లు శనివారం కిటకిటలాడాయి. బాణసంచా దుకాణాల్లోనూ సందడి వాతావరణం కనిపించింది. - వివరాలు 3లో



కొత్తగూడెం సూపర్‌బజార్ సెంటర్‌లో ప్రమిదల కొనుగోళ్ల సందడి..

రెబెల్స్.. లేనట్లే !

- బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు తక్కువ బెడద
- టికెట్ దక్కకపోవడంతో పార్టీ మారిన పలువురు
- బరిలో నిలిచేందుకు సాహసించని మరికొందరు
- కొత్తగూడెం ఏఐఎఫ్‌బీ అభ్యర్థిగా 'జలగం'



సాక్షిప్రతినిధి, ఖమ్మం: అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు గడువు ముగియగా, ప్రధాన పార్టీల అభ్యర్థులకు చాలా వరకు రెబల్స్ బెడద తప్పింది. చెప్పుకోదగిన స్థాయిలో సొంత పార్టీ నేతలు బరిలోకి దిగకపోవడంతో అభ్యర్థులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, టికెట్ దక్కని ఆశావహులు ఆవేదనకు గురైనా అధినాయకత్వాలు బుజ్జగించడంతో పరిస్థితి సద్దుమణిగింది. మరికొందరు అసంతృప్త నేతలు పార్టీ మారినా అభ్యర్థుల ప్రకటన పూర్తికావడంతో పోటీ చేసే పరిస్థితి లేదు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసేందుకు చాలామంది సాహసించలేదు. కొత్తగూడెంలో మాత్రం బీఆర్‌ఎస్ టికెట్ ఆశించిన జలగం వెంకట్రావు చివరకు రాజీనామా చేసి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్(ఏఐఎఫ్‌బీ) పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

కలిసొచ్చిన ముందస్తు ప్రకటన

బీఆర్‌ఎస్ అభ్యర్థులను రెండున్నర నెలల ముందుగానే ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వైరా సిట్టింగ్ ఎమ్మెల్యే రాములునాయక్ మినహా మిగిలిన చోట్ల సిట్టింగ్‌లకే టికెట్లు కేటాయించారు. దీంతో టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన ఆశావహులు కొందరు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియపై కొందరు నేతలు, వైరా అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌పై సిట్టింగ్ ఎమ్మెల్యే రాములునాయక్ భగ్గుమన్నప్పటికీ మంత్రులు పువ్వాడ, కేటీఆర్ బుజ్జగించడంతో శాంతించారు. భద్రాచలంలో తెల్లం వెంకట్రావుకు టికెట్ కేటాయించడాన్ని స్థానిక నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. మరికొన్ని చోట్లా ఇదే పరిస్థితి ఉన్నా బయటపడలేదు. కాగా, అభ్యర్థులను ముందుగా ప్రకటించడంతో అసంతృప్త నేతలకు నచ్చజెప్పేందుకు అగ్ర నాయకత్వానికి సమయం దొరికినట్టయింది. కొన్నిచోట్ల అభ్యర్థులకు మద్దతు ప్రకటించినా మరికొన్ని చోట్ల పార్టీ మారారు. ఇదే క్రమంలో పాలేరు టికెట్ ఆశించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరి ఖమ్మం నుంచి పోటీ చేస్తున్నారు.

దఫదఫాలుగా కాంగ్రెస్..

కాంగ్రెస్ మాత్రం అభ్యర్థుల ఎంపికపై తీవ్రంగా కసరత్తు చేసింది. సర్వే నివేదికలు, గెలుపు అవకాశాలు కలిగిన అభ్యర్థులను వడపోసిన తర్వాతే జాబితా సిద్ధం చేసింది. దీనికి చాలా సమయం పట్టడంతో ఆశావహులు ఢిల్లీ, హైదరాబాద్ చుట్టూ తిరిగారు. తొలుత ఎలాంటి ఇబ్బంది లేని మధిర నుంచి సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం నుంచి మాజీ మంత్రి తుమ్మల, పాలేరు నుంచి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాచలం నుంచి పొదెం వీరయ్య, పినపాక నుంచి పాయం వెంకటేశ్వర్లును ప్రకటించింది. ఇక ఇల్లెందు టికెట్ కోసం ఎక్కువ మంది పోటీపడగా, వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట అభ్యర్థుల ప్రకటనలోనూ ఆలస్యమైంది. ఈనెల 6న రాత్రి కాంగ్రెస్ పార్టీ వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, ఇల్లెందు అభ్యర్థులను ప్రకటించింది. దీంతో అసంతృప్తులు ఆందోళనలు చేపట్టారు. కాగా, పొత్తులో భాగంగా కొత్తగూడెం టికెట్‌ను సీపీఐకి కేటాయించడంతో అక్కడి నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఒకే ఒక్కడు..

టికెట్ దక్కని అసంతృప్తుల్లో చాలామంది ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగానే ఉన్నారు. ఈ అంశం ప్రధాన పార్టీల అభ్యర్థులకు కలిసొస్తుందని నమ్ముతున్నారు. టికెట్ దక్కని వారు రెబల్‌గా పోటీకి సిద్ధమయ్యేవారు. కానీ ఈసారి కాంగ్రెస్‌లోని అసంతృప్తులు బీఆర్‌ఎస్‌లో చేరారే తప్ప బరిలో నిలిచేందుకు ఉత్సాహం చూపలేదు. గత ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన జలగం వెంకట్రావుకు ఈసారి టికెట్ దక్కలేదు. దీంతో ఆయన బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా కొత్తగూడెం నుంచి నామినేషన్ వేశారు. కొత్తగూడెంలో జలగం మినహా ఎక్కడ కూడా రెబల్ అభ్యర్థులు చెప్పుకోదగిన స్థాయిలో లేకపోగా.. స్వతంత్ర అభ్యర్థులు మాత్రం చాలా మంది నామినేషన్ వేయడం గమనార్హం.


జంగ్ తెలంగాణ

అసంతృప్త నేతలు బీఆర్‌ఎస్ వైపు

కాంగ్రెస్‌లో టికెట్ దక్కని అసంతృప్త నేతలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఊకె అబ్బయ్య, ఇల్లెందుకు చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్, కొత్తగూడేనికి చెందిన ఎడవల్లి కృష్ణ, సత్తుపల్లికి చెందిన మానవతారాయ్, కొండూరి సుధాకర్, ములకలపల్లి జెడ్పీటీసీ సున్నం నాగమణి తదితరులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమక్షాన బీఆర్‌ఎస్ కండువాలు కప్పుకున్నారు.

జిల్లా ఓటర్లు 9,66,439

- కొత్తగా 21,345 మందికి అవకాశం
- అన్ని నియోజక వర్గాల్లోనూ మహిళలే అధికం



సూపర్‌బజార్(కొత్తగూడెం): కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు అనంతరం జిల్లా ఓటర్ల లెక్క తేలింది. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో 9,66,439 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 4,71,745 మంది, మహిళలు 4,94,650 మంది, ఇతరులు 44 మంది ఉన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గత నెల 4వ తేదీన ఓటర్ల జాబితా ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కొత్త ఓటర్ల నమోదు, మార్పులకు అవకాశం కల్పించి అక్టోబర్ 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో పినపాక నియోజకవర్గంలో కొత్తగా 4,459 మంది, ఇల్లెందులో 5,042, కొత్తగూడెంలో 6,943, అశ్వారావుపేటలో 2,204, భద్రాచలం నియోజకవర్గంలో 2,697.. మొత్తం 21,345 మంది కొత్త ఓటర్లు నమోదయ్యారు. గత నెల నాలుగో తేదీన ప్రకటించిన జాబితాలో 9,45,094 మంది ఓటర్లు ఉండగా, ఇప్పుడా సంఖ్య 9,66,439కి పెరిగింది.

నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
పినపాక	97,821	1,00,577	4	1,98,402
ఇల్లెందు	1,07,909	1,11,658	2	2,19,,569
కొత్తగూడెం	1,18,385	1,25,434	27	2,43,846
అశ్వారావుపేట	76,193	79,761	7	1,55 961
భద్రాచలం	71,437	77,220	4	1,48,661
	4,71,745	4,94,650	44	9,66,439

ఓటుహక్కు వినియోగించుకోవాలి



ఓటుహక్కు పొందిన వారంతా ఈనెల 30న జరిగే ఎన్నికల్లో తప్పకుండా వినియోగించుకోవాలి. ఓటరు నమోదులో భాగస్వాములైన వారందరికీ అభినందనలు.

– డాక్టర్ ప్రియాంక ఆల, జిల్లా ఎన్నికల అధికారి

బీఆర్‌ఎస్‌లోకి కొండూరు, సున్నం

- మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరిక
- ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యాన గులాబీ దళంలోకి..



కొండూరు సుధాకర్, నాగమణి తదితరులతో మంత్రి కేటీఆర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

సాక్షిప్రతినిధి, ఖమ్మం: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి నిరాశకు గురైన ఇద్దరు నేతలు శనివారం బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సత్తుపల్లి టికెట్ ఆశించిన కొండూరు సుధాకర్, అశ్వారావుపేట టికెట్ ఆశించిన ములకలపల్లి జెడ్పీటీసీ సున్నం నాగమణిని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శనివారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ వద్దకు తీసుకెళ్లారు. దీంతో వారికి మంత్రి కేటీఆర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొండూరు సుధాకర్ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు కాగా.. సున్నం నాగమణి సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు అనుచరురాలు. వీరిద్దరూ తమకు టికెట్ దక్కుతుందని చివరి నిమిషం వరకు వేచి ఉన్నా ఇతరులకు కేటాయించడంతో కాంగ్రెస్‌ను వీడారు.

ఎన్నికల పరిశీలకుల నియామకం

సూపర్‌బజార్(కొత్తగూడెం): జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్లుగా ముగ్గురిని ఎన్నికల సంఘం నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా నియోజకవర్గ పరిశీలకులు పని దినాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు.

నియోజకవర్గం	పేరు	సెల్ నంబర్	ఫోన్ చేయాల్సిన సమయం
కొత్తగూడెం	కమల్‌కిషోర్	6303743371	సాయంత్రం 4 నుంచి 5
ఇల్లెందు, పినపాక	హరికిషోర్	6303713285	ఉదయం 9 నుంచి 10
భద్రాచలం, అశ్వారావుపేట	ఎస్ గణేష్	6303715534	సాయంత్రం 5 నుంచి 6

ఎట్టకేలకు ఏకమయ్యారు !

- కలుసుకున్న తోడల్లుళ్లు



ఎడవల్లి నివాసంలో కలుసుకున్న వనమా, వద్దిరాజు రవిచంద్ర తదితరులు

పాల్వంచ : రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరనడానికి నిదర్శనంగా నిలిచారు ఇద్దరు ప్రత్యర్థి రాజకీయ తోడల్లుళ్లు. టీపీసీసీ జనరల్ సెక్రటరీగా ఉన్న ఎడవల్లి కృష్ణకు కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో మనస్తాపానికి గురి కాగా, సీఎం కేసీఆర్ పిలిచి బీఆర్‌ఎస్‌లో చేర్చుకున్నారు. ఇప్పటికే ఇక్కడ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు బరిలో ఉండడంతో ఇద్దరూ కలిసి పనిచేయాలని కేసీఆర్ సూచించారు. దీంతో దశాబ్దాల తరబడి రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న వనమా, ఎడవల్లి ఒక్కటయ్యారు. శనివారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు దంపతులు ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో కలిసి ఎడవల్లి కృష్ణ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం విలేకరులతో రవిచంద్ర మాట్లాడుతూ వనమా 70 వేల మెజార్టీతో గెలుస్తారని, కాంగ్రెస్ పొత్తుతో ఉన్న సీపీఐ అభ్యర్థి, ఇండిపెండెంట్ అభ్యర్థులకు డిపాజిట్లు రాకుండా చేస్తామని అన్నారు. వనమా మాట్లాడుతూ తమకు కొంత కాలంగా అభిప్రాయబేధాలు ఉన్నాయని, కానీ ఎడవల్లి రాజకీయాల్లో ఎంతో చురుకైన పాత్ర వహించారని అన్నారు. ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ బీసీలకు టికెట్లు ఇవ్వకుండా మోసం చేసిందని, వనమాను గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

అప్రమత్తంగా ఉండండి

ములకలపల్లి : ఎన్నికలను పురస్కరించుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ్‌కుమార్ పాల్ ఆదేశించారు. మండల పరిధిలోని కంపగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును శనివారం ఆయన తనిఖీ చేశారు. అక్రమంగా మద్యం, డబ్బు తరలించకుండా చూడాలని ఫ్లయింగ్ స్క్వాడ్ బృందానికి సూచించారు. ఆయన వెంట ఎస్సీ కార్పొరేషన్ ఈడీ గద్దం సంజీవరావు, ఎఫ్‌ఎస్ టీం ఇన్‌చార్జ్ మోతీలాల్ ఉన్నారు.

మా బతుకులు.. మారేదెన్నడు?

- ఏళ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్నాం..
- గైర్హాజర్లకు పెనాల్టీలు రద్దు చేయాలి
- జాతీయ పండుగలకు మస్టర్‌తో కూడిన సెలవులు ఇస్తే మేలు
- కాంట్రాక్ట్ కార్మికుల మనోగతం

గైర్హాజర్‌కు పెనాల్టీలా?

సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు అత్యవసర పరిస్థితుల్లో విధులకు వెళ్లలేకపోతే.. ఆ గైర్హాజర్‌కు పెనాల్టీలు చెల్లించాల్సి ఉంది. అప్పుడే మరుసటి రోజు మస్టర్లకు అనుమతి ఉంటుంది. ఇక జాతీయ పండుగలకు పర్మనెంట్ కార్మికులకు సెలవుతో కూడిన మస్టర్ ఇస్తుండగా, కాంట్రాక్ట్ కార్మికులకు ఈ సదుపాయం లేదు. వీటిపై ఏళ్ల తరబడి పోరాడుతున్నా పాలకులు పట్టించుకోవంలేదు.



'సాక్షి'చర్చా గోష్టిలో పాల్గొన్న కాంట్రాక్ట్ కార్మికులు

ప్రజా అజెండా

ఇల్లెందు: పర్మనెంట్ కార్మికులకు దీటుగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నా తగిన వేతనం, భద్రత లేదు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సి ఉంది. హక్కులు, సౌకర్యాలు, సదుపాయాలు, అలవెన్సులు అమలు చేయాల్సి ఉంది. కానీ ఇవేమీ అమలు కావడం లేదు. సింగరేణి, రైల్వే రంగాల్లోని కాంట్రాక్ట్ కార్మికుల బతుకులు దయనీయంగా మారాయి. పాలకులు మారినా వీరి తల రాతలు మారటం లేదు. ఇల్లెందులోని సింగరేణి సివిల్ విభాగం వద్ద 'సాక్షి' ఆధ్వర్యాన ప్రజా అజెండా పేరిట సమావేశం నిర్వహించగా పలువురు కార్మికులు తమ మనోగతం వెల్లడించారు.

కాంట్రాక్ట్ కార్మిక వ్యవస్థకు ఆద్యుడు చంద్రబాబే..

సింగరేణి, రైల్వేతోపాటు ప్రభుత్వ విభాగాల్లోనూ కాంట్రాక్ట్ వ్యవస్థకు ఆద్యుడు నాటి సీఎం చంద్రబాబు నాయుడేనని కాంట్రాక్ట్ కార్మికులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇక కాంట్రాక్ట్ వ్యవస్థను ఒకే పెన్ను పోటుతో తొలగిస్తానని 2014 ఎన్నికల సభల్లో టీఆర్ఎస్ నేత కేసీఆర్ ప్రకటించారు. కానీ నేటికీ వారి పరిస్థితి మారలేదు. సింగరేణిలో సుమారు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నారు. వీరికి కనీస వేతనం రూ. 25 వేలు చెల్లించాల్సి ఉండగా, రూ.15 వేలే ఇస్తున్నారు. అందులో కూడా కటింగ్‌లు పోనూ రూ.13 వేలు అందుతున్నాయి. హైపవర్ కమిటీ వేతనం ఇవ్వాల్సి ఉన్నా అమలు చేయటం లేదు. అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ. 437, సెమీ స్కిల్డ్‌కు రూ. 519, స్కిల్డ్‌కు రూ. 625 చెల్లిస్తున్నారు. అయితే ఈ వేతనంతో కుటుంబాలు గడవటం కష్టంగా మారిదని కార్మికులు ఆవేదన చెందుతున్నారు.

పైసా చెల్లించటం లేదు



ఆరేళ్లుగా సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వం పైసా వేతనం పెంచడంలేదు. లాభాలకు కాంట్రాక్ట్ కార్మికులే కారణం అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు మాత్రం పెంచటం లేదు.
– యాకూబ్‌షావలీ, ఇల్లెందు

హామీలు విస్మరిస్తున్నారు..



కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్న మమ్మల్ని రెగ్యులరైజ్ చేయకుండా తాత్సారం చేస్తున్నారు. తక్కువ వేతనంలో కుటుంబాలు గడవటం కష్టంగా మారింది. పాలకులు హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొన్నాం. కానీ వేతనాలు పెంచట్లే.
– ఎం.శ్రీను, కాంట్రాక్ట్ కార్మికుడు, మేషన్ విభాగం, ఇల్లెందు

సుప్రీం తీర్పు అమలేది..?



రైల్వేలో 30 ఏళ్లుగా పని చేస్తున్నా. వేతనం రూ.25 వేలు చెల్లించాల్సి ఉన్నా రూ. 13 వేలే ఇస్తున్నారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించడం లేదు. కుటుంబాలు గడవటం కష్టమవుతోంది.
– కె.రఘు, రైల్వే కాంట్రాక్టు కార్మికుడు, ఇల్లెందు

జీతం సరిపోవట్లే..



సింగరేణిలో సివిక్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న నాకు జీతం సరిపోవటం లేదు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడే పని చేస్తున్నా. ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలి. ఎన్నికలప్పుడు హామీలు ఇస్తున్నారు. ఆ తర్వాత మరిచిపోతున్నారు.
– మంజులోథ్, కాంట్రాక్ట్ కార్మికురాలు, ఇల్లెందు

మా గోస పట్టించుకోవాలి



ప్రభుత్వం మాకు మెరుగైన వేతనాలు ఇవ్వాలి. చట్టాలు చేశామని చెబుతున్నా అందుకు తగిన వేతనం అందకపోతే ఆ చట్టాలు నిరుపయోగం. ఈ ఎన్నికల్లో కాంట్రాక్ట్ కార్మికుల గోస పట్టించుకునే వారు ముందుకు రావాలి.
– విజయ, సివిక్ విభాగం కార్మికురాలు, ఇల్లెందు

జీవితాలు బుగ్గి..



ఎన్నో ఏళ్లుగా హౌస్ కీపింగ్ విభాగంలో పనులు చేస్తున్నా. రోజంతా పని చేసే చోట ఆ తర్వాత ఇంటి పనులు చేసి జీవితాలు బుగ్గిఅవుతున్నాయి. అనారోగ్యం పాలైతే పట్టించుకునే వారు ఉండరు. కార్మికుల మీద పాలకులకు దయ లేదు.
– మల్లేశ్వరి, హౌజ్ కీపింగ్ విభాగం కార్మికురాలు, ఇల్లెందు

నాడు కూటమిలో.. నేడు ప్రత్యర్థులుగా!


2018 ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్న వనమా, కూనంనేని

సుజాతనగర్: రాజకీయాల్లో శాశ్వత శత్రుత్వం, మిత్రుత్వం ఉండవనేది అందరికీ తెలిసిన విషయమే. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థిగా వనమా వెంకటేశ్వరరావు పోటీచేశారు. అప్పుడు మహాకూటమిగా సీపీఐ, టీడీపీ, టీజేఎస్ పార్టీలు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపారు. దీంతో వనమాను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రచారంలో పాల్గొన్నారు. మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యాన వనమా ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉండగా... సీపీఐ, కాంగ్రెస్ కూటమి నుంచి కూనంనేని సాంబశివరావు పోటీ చేస్తున్నారు. దీంతో వీరిద్దరు ఎవరికి వారు ప్రచారంలో నిమగ్నయ్యారు. అప్పటి టీఆర్ఎస్ పాలనను ఎండగడుతూ ఆ పార్టీ అభ్యర్థి జలగం వెంకటరావును ఓడించాలని వనమా ప్రచారం చేయగా... ఇప్పటి బీఆర్ఎస్ పాలనను ఎండగడుతున్న కూనంనేని ఆ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తుండడం గమనార్హం.

క్షణాల్లో ఓటరు గుర్తింపు కార్డు



సుజాతనగర్: కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి ఓటరు గుర్తింపు కార్డు అందడం రకరకాల కారణాలతో ఆలస్యమవుతుంది. అయితే, పోస్ట్‌లో వచ్చే కార్డు కోసం వేచి చూడాల్సిన పని లేకుండా కేంద్ర ఎన్నికల సంఘం సౌలభ్యం కల్పించింది. దీనిద్వారా ఇంట్లో నుంచే ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఇలా చేస్తేసరి...

ముందుగా ఎన్‌వీఎస్‌పీ పోర్టల్‌లో voterrecgov.in లాగిన్ అవ్వాలి. ఆతర్వాత హోమ్‌పేజీలో ఉన్న ఈ–ఎపిక్ డౌన్‌లోడ్ ఆప్షన్ ఎంచుకోవాలి. అనంతరం స్క్రీన్‌పై అడిగినట్లు మొబైల్ నంబర్ లేదా ఈ మెయిల్ ఐడీ లేదా ఎపిక్ నంబర్ నమోదు చేసి సబ్‌మిట్ బటన్ నొక్కాలి. ఆతర్వాత రిక్వెస్ట్ ఓటీపీపై క్లిక్ చేస్తే ఫోన్‌కు ఓటీపీ నంబర్ వస్తుంది. ఆ నంబర్‌ను నిర్దేశిత బాక్సులో నమోదు చేశాక ఈ–ఎపిక్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. తద్వారా ఓటర్ ఐడీ పీడీఎఫ్ ఫార్మాట్‌లో డౌన్‌లోడ్ అవుతుంది. ఇక ఫిజికల్‌గా కార్డు కావాలనుకుంటే మాత్రం మీ సేవా లేదా ఇంటర్నెట్ సెంటర్‌కు వెళ్లి ప్రింట్ తీసుకోవచ్చు.

తప్పిన తిప్పలు

ఆన్‌లైన్ ద్వారా సొంతంగా ఓటరు గుర్తింపు డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం అందుబాటులోకి రావడంతో ఎన్నికల సంఘం పంపే కార్డు కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సిన తిప్పలు తప్పాయి. అయితే, ఈ సౌలభ్యం గతంలోనూ ఉన్నా ఆమోదం పొందేందుకు చాలా సమయం పట్టేది. నమోదిత వివరాలు సంబంధిత అసెంబ్లీ ఎన్నికల అధికారి ఆమోదించిన తరువాతే ఆ ప్రక్రియ పూర్తయ్యేది. కానీ ఇప్పుడు చాలా సులభంగా కార్డు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం వచ్చింది.

నగదు సీజ్

దమ్మపేట: ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. మండలంలోని మందలపల్లి చెక్‌పోస్ట్ వద్ద చేస్తున్న శనివారం కారులో రూ.1,95,000 నగదు తరలిస్తుండగా గుర్తించారు. వాహనదారుడు ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

అశ్వారావుపేటలో రూ.1.22 లక్షలు..

అశ్వారావుపేటరూరల్: ఆధారాలు లేకుండా కారులో తరలిస్తున్న నగదును శనివారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. అశ్వారావుపేట సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఎస్సై పి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఏపీలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడేనికి చెందిన రామిరెడ్డి అనే వ్యక్తి కారులో రూ.లక్షా 22 వేల నగదు తీసుకెళ్తుండగా గుర్తించారు. ఈ నగదుకు ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

వైరా బస్టాండ్‌లో గంజాయి స్వాధీనం


పట్టుబడిన యువకులను విచారిస్తున్న అధికారులు

వైరా: వైరాలోని ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. భద్రాచలం డిపో బస్సులో తనిఖీ చేయగా సుమారు 12.50 కేజీల గంజాయితో యువకులు పట్టుబడ్డారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఖమ్మం వెళ్తున్న శివ, అఖిల్ వద్ద మూడు లగేజీ బ్యాగుల్లో రూ.1.50 లక్షల విలువైన గంజాయి లభించిందని అధికారులు తెలిపారు. తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ విజయేందర్, ఎస్ఐ అచ్చారావు పాల్గొన్నారు. కాగా, గంజాయితో పాటు యువకులను ఖమ్మం తరలించి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

రేగళ్లలో జలగం ఎన్నికల ప్రచారం


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జలగం వెంకట్రావు

కొత్తగూడెం రూరల్: కొత్తగూడెం నియోజకవర్గ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం వెంకట్రావు రేగళ్ల గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ప్రత్యేకమైన స్థానం కల్పించారని గుర్తుచేశారు. తాను కొత్తగూడెం ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అభివృద్ధి పనులు నేటితరంతోపాటు భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడేలా ఉండాలని పేర్కొన్నారు. ఈ సారి తనను గెలిపిస్తే కొత్తగూడెం రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తన కంటూ ప్రత్యేక కార్యాచరణ ఉందన్నారు. రాజకీయమైన వ్యక్తిగత విమర్శలు తనకు అవసరం లేదని, తాను చేసిన అభివృద్ధినే ఎజెండాగా చెప్పుకుంటూ ప్రచారం చేస్తానని వివరించారు. ఈ ఐదేళ్లలో కొత్తగూడెం ప్రజలు ఏం కోల్పోయారో వారికి తెలుసని, ఎవరికి ఓటు వేయాలో ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేగళ్ల గ్రామ పంచాయతీకి చెందిన ప్రముఖులు స్వచ్ఛందంగా జలగంకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీ మేరెడ్డి వసంత, నాయకులు మేరెడ్డి జనార్దన్ రెడ్డి, ప్రశాంతనగర్ ఎంపీటీసీ మొక్కల శిరీష, జలగం అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ అడుగు కూడా పడలేదు!

- ఇప్పటివరకు భద్రాచలంలో ఆ పార్టీకి దక్కని విజయం
- ఈ ఏడాది ఎన్నికల్లో పోటీయే కరువు

భద్రాచలం: భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం 1952లో ఏర్పడినప్పటి నుంచి 2018 వరకు 16సార్లు ఎన్నికలు జరిగాయి. ఇక్కడి నుంచి సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. అయితే, రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకున్న టీడీపీకి మాత్రం ఇక్కడి ప్రజలు ఒక్కసారి కూడా అవకాశం ఇవ్వలేదు. పలుమార్లు సీపీఐ, సీపీఎంతో మిత్రపక్షంగా వ్యవహరించింది. కొన్నిసార్లు విడిగా పోటీ చేసినా ఆదరణ దక్కలేదు. 1999లో టీడీపీ తరఫున పోటీచేసిన చిచ్చడి శ్రీరామమూర్తి రెండో స్థానంలో, 2004లో సోడె రామయ్య రెండో స్థానంలో, 2014లో ఫణీశ్వరమ్మ రెండో స్థానానికే పరిమితమయ్యారు. ఇక ఈ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా టీడీపీ పోటీలోనే లేదు. దీంతో భద్రాచలం నియోజకవర్గంలో టీడీపీకి ఎమ్మెల్యే పదవి కలగానే మిగిలిపోయింది.

జామాయిల్ చెట్లు నరికివేత


నరికి, సైజులుగా మార్చిన జామాయిల్ కలప

అశ్వారావుపేటరూరల్: రిజర్వు ఫారెస్ట్‌లో ఏళ్లనాటి జామాయిల్ చెట్లను అక్రమంగా నరికివేసిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం వద్దగల రిజర్వు ఫారెస్ట్(అల్లిగూడెం మార్గం)లో సుమారు ఏళ్లనాటి పెద్దపెద్ద జామాయిల్ చెట్లు ఉన్నాయి. ఇందులో 20 చెట్లకు పైగా అశ్వారావుపేటకు చెందిన ఓ వ్యాపారి అక్రమంగా నరికి, విక్రయించేందుకు తరలిస్తున్నాడు. స్థానికులు గుర్తించి దమ్మపేట ఫారెస్ట్ రేంజర్ కరుణాకర్‌చారికి ఫిర్యాదు చేయగా, ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఫారెస్ట్ అధికారులు దాడి చేసి, అడ్డుకున్నారు. అప్పటికే పెద్ద పెద్ద చెట్లను నరికి సైజులుగా మార్చి ట్రాక్టర్లపై తరలించుకుపోయినట్లు సమాచారం. విచారణ చేపట్టిన అటవీశాఖ అధికారులు సదరు వ్యాపారిని గుర్తించి కేసు నమోదు చేశారు. రూ.47 వేలు జరిమానా విధించి వసూలు చేశారు. కాగా, సమీపంలోని ఓ రైతు కూడా జామాయిల్ చెట్లను సదరు వ్యాపారికి విక్రయించినట్లు తెలిసింది. ఈ విషయమై ఫారెస్ట్ రేంజర్ కరుణాకర్‌ను వివరణ కోరగా.. జామాయిల్ చెట్లను నరికి, తరలించిన విషయం వాస్తవమేనని తెలిపారు. మరోసారి ఇలా జరగకుండా ప్రైవేటు భూములు, ఫారెస్ట్ భూమి మధ్య కందకాన్ని తవ్విస్తామని పేర్కొన్నారు.

ప్రతిభ చాటిన చిన్నారి జాన్విక


విద్యార్థినిని అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

మణుగూరు టౌన్ : మండలంలోని బాంబేకాలనీలో ఉన్న ఎక్సలెంట్ పాఠశాలలో యూకేజీ చదువుతున్న కె.జాన్విక ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించిందని ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసుఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఎండీ ఖాదర్ శనివారం తెలిపారు. ఫాస్టెస్ట్ కిడ్ టు రిసైట్ అండ్ రైట్ సింబల్స్ ఆఫ్ ఆల్ ఎలిమెంట్స్ ఆఫ్ ది పీరియాడిక్ టేబుల్ విభాగంలో నాలుగు నిమిషాల వ్యవధిలో 118 పీరియాడిక్ ఎలిమెంట్స్ చెప్పడంతోపాటు బ్లాక్ బోర్డుపై రాసి ప్రతిభ చాటిందని వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్, కరస్పాండెంట్, డైరెక్టర్లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం జేఎం ఖాన్, భాను ఖాన్, గబ్బర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంతో చంద్రమోహన్‌కు అనుబంధం

భద్రాచలం: ప్రముఖ సినీ నటుడు చంద్రమోహన్‌కు భద్రాచలంతో అనుబంధం ఉంది. ఎన్నో సినిమాల్లో నటించిన ఆయన మృతి చెందిన విషయం విదితమే. వెంకటేష్, శ్రీకాంత్‌లు హీరోగా నటించిన సంక్రాంతి సినిమా షూటింగ్ భద్రాచలంలో జరిపారు. ఆ సినిమాలో కీలక పాత్ర పోషించిన ఆయన రామాలయం, కరకట్ట, పరిసర ప్రాంతాల్లో జరిగిన షూటింగ్‌లో పాల్గొన్నారు. రెండు సార్లు స్వామివారి దర్శనానికి వచ్చినట్లు ఆలయ అర్చకులు పేర్కొంటున్నారు. కాగా చంద్రమోహన్ మృతి పట్ల స్థానిక కళాకారులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు.

ఎక్సైజ్ అధికారుల దాడి

దుమ్ముగూడెం : మండలంలోని పర్ణశాల, నర్సాపురం, పాత జిన్నెలగూడెం, కేశవపట్నం, ములకపాడు గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. 40 లీటర్ల నాటుసారా, 100 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని, 8 మందిపై కేసు నమోదు చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దాడులను కొనసాగించగా, ఎస్ఐ మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి II పెళ్ళిచూపులు

ఆదివారం 12-11-2023

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కాపు/41/5'11" / (Unmarried, Govt. ఆఫీసర్, 75,000/- PM, దృష్టిలోపం) గల వరునికి, కేవలం వివాహం అలస్యమైన 30yrs పై బడిన Unmarried హిందూ వధువు కావలెను. Ph: 9177904999 (No Brokers). [H-793612]

రెడ్డి/32y/5'9"/M.Tech/MS/10 లక్షలు నెలకు/60Cr ప్రాపర్టీ Only Sonకి వధువు కావలెను. డైరెక్ట్. No Brokers. 8019468462, 8897213126 [H-793430]

40 సం॥ వయసు కలిగి, అవివాహితుడైన PG చదివిన 5.7" ఎత్తు, 25 లక్షల ఆదాయం, హైదరాబాద్‌లో సెల్ఫ్ ఎంప్లాయి వరునికి వధువు కావలెను. సం॥ 9985637279 [WB-30813]

రెడ్డి: OC/30/5'8"/B.Tech/4 Lakhs. pm/ కోట్ల ఆస్తి/ వరుడికి మంచి వధువు కావలెను. వెరివెరి అర్జెంటు. Ph: 6303293337, వాట్సప్: 8187053655 [H-14034]

SC మాల & క్రిస్టియన్ M.Tech/C.Govt. కస్టమ్స్ ఇన్స్‌పెక్టర్/ 80,000- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9676995093 [H-14034]

SC మాదిగ & క్రిస్టియన్ B.Tech(సివిల్)/ Govt A.E.E/ R&B Dept/ 85000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9676995093, 9703978131 [H-14034]

క్రిస్టియన్ మాల: B.Tech/ C.Govt మేనేజర్ / SBI/ 70,000/- pm/ 5'10" ఎత్తు/ 30 సం॥ల వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. Ph: 8790016395 [H-14034]

రెడ్డి హైప్రొఫైల్: 30 బిజినెస్ ఫ్యామిలీ "PG, 28, జాబ్ " రెడ్డి. USA, 32 డివోర్స్ "డాక్టర్, రెడ్డి, 36, డివోర్స్ "వ్యాపారవేత్త 51, విడో "రెడ్డి దేశ/విదేశీ ఫస్ట్, సెకండ్ అలస్యం Matches కోసం Contact: 6304826162 [H-14034]

36 సం.ల/బిజినెస్ చేస్తున్న ప్రాపర్టీ ఉన్న వరుడుకి రెండవ/విడో పిల్లలు ఉన్న వారు అయినా సంప్రదించండి. ఔరీ, కుల ప్రసక్తి లేదు. ఫోన్ : 6301055248, 8331825043 [HA-30284]

రెడ్డి:33/ 5.6/ Govt.Job /35,000/P.M. వరుడికి రెడ్డి/B.Tech/జాబ్ చేస్తున్నా ok.అందమైన వధువు కావలెను. డైరెక్ట్‌గా సం.ప్ర॥99637 93636. [L-798904]


Reddy/40/5.6/B.Tech Software employee good salary any 1st and 2nd FAIR అందమైన అమ్మాయి తోడుకు కావలెను. Direct contac t: 73375 86682 [L-798903]

వైశ్య(డైరెక్ట్) 52/5'3 లేట్ మ్యారేజ్ B.A.,B.L. బిజినెస్ చేస్తున్న వెల్‌సెటిల్డ్ వరునికి వధువు కావలెను. (1లేదా 2వ మ్యారేజి) A.P., W.G.Dist., తణుకు. సంప్ర: 93812 12746. [P-1871]

★

అమ్మాయి కావలెను అన్ని కులాలు 1వ వదువు అవసరం లేదు. కోమట్ల అబ్బాయి 35, M.Sc., M.Ed., ప్రైవేట్ లెక్చరర్ 18 వేలు, ఆస్తి 40 లక్షలు, నల్లగొండ. : 9121325068 [Y-772549]

వరుడు కావలెను



కుల ఆస్తి పట్టింపు లేదు/బిజినెస్, జాబ్, 2L/PM 6 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. ముఖాముఖి కల్పించబడును. ఇల్లరికం OK ఇచ్చితంగా కుదుర్చబడును. Ph: 9704477206 [H-793384]

రెడ్డి/45yrs/ కుల పట్టింపులేదు/ ఫెయిర్/ovt. ఎంప్లాయ్, 1 లక్ష K (PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, స & సొంత 3 ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర: 8374802603 [H-793612]

కాపు/35 yrs/ కుల పట్టింపులేదు/2nd మ్యారేజ్, Govt. ఎంప్లాయ్, 70K (PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, బిజినెస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర: 9492081545 [H-793612]

డైవర్స్ 2వ పెళ్లి/36 yrs, Govt. ఎంప్లాయ్, 2,00,000/- (pm), వెల్‌సెటిల్డ్, కుల ప్రసక్తిలేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా Ok). సంప్ర: 8332006483 [H-793612]

39 yrs/ డైవర్స్/ 2వ పెళ్లి/Govt. ఎంప్లాయ్, 2,50,000/- (pm), వెల్‌సెటిల్డ్, కుల ప్రసక్తిలేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా Ok). సంప్ర: 7386550413 [H-793612]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి New York, BE, MS, 27, 6' 1", 100 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 6', Data Analyst, 80 K, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Atlanta, BE, MS, 29, 6', Engineer, 110 K, H1, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 29, 6' 1", Software Developer, 140 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Govt, MBA, 27, 5' 3", 18 L P/A, 18 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, MBA, 26, 5' 3", Hyderabad, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 26, 5' 6", SWE, 130 K, H1, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK BE, MBA, 26, 5' 6", 5 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
(రెడ్డిలకు మాత్రమే)
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp. Colony) Hyderabad
D.V. Koti Reddy
98480 11818, 93933 11818

రెడ్డి New York, BE (NIT), MS, 28, 6', Associate, 200 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 8", Sr SWE, 160 K, 30 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 29, 5' 8", Sr Analyst, 31 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 11", PG Doctor, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 4", SWE, 22 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 5", Analytics, 50 Crores, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Sanjose, BE, MS, 28, 5' 3", Project Engineer, 150 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BDS, MDS, 28, 5' 8", Dental Doctor, 20 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

రెడ్డి/విడో/57/5'5"/V.Fair/Govt (HM)/25 ఎకరాల కొబ్బరి తోటలు/సొంత ఇల్లు రెంట్స్/2 L/PM గల ఏ బాదరబందీలేని సాంప్రదాయక వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 9492718486 [H-793384]

చౌదరి/విడో/55y/తెల్లనిచాయ/తక్కువ చదువు/చిన్న ఉద్యోగం/2 ఇల్లులు గల వెల్ సెటిల్డ్ ఒంటరి వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 8977079749 [H-793384]

కాపు/కుల పట్టింపు లేదు/2వ పెళ్ళి/53y/విడో/సొంత ఇల్లులు/ రెంట్స్/పిల్లలు లేదు/సొంత ప్రాపర్టీ ఎలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్). Ph: 7799083500, 7386660643 [H-793384]

FC/విడో/60y/5'4"/Fair/రిటైర్డ్ పెన్షనర్/సొంత ఇల్లు & రెంట్స్/5 ఎకరాల పొలం/మంచి ఆర్థిక స్తోమత గల వెల్ సెటిల్డ్ వధువుకు మంచి స్నేహస్వభావం గల వరుడు కావలెను. కులప్రసక్తి లేదు. Ph: 7095845789 [H-793384]

కమ్మ/38y/5'5"/Bank Employ/Fair/80 వేలు నెలకు/20Cr ప్రాపర్టీ కల్గిన అందమైన వధువుకి Job/Business చేయు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 7396608019, 8019484384 [H-793430]

రెడ్డి/58y/5'3"/సొంత కోళ్లఫారం/2 లక్షలు నెలకు/20 ఎకరాల తోట కల్గిన విడో వధువుకి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 8019484384, 7396608019 [H-793430]

రెడ్డి/26 / 5'5" /M.Tech / 3 Lakhas PM/ 10Cr వధువుకి వరుడు కావలెను. డైరెక్ట్. No Brokers. Ph: 8897213126, 8019468462 [H-793430]

రెడ్డి/27y / 5'4 / B.Tech/MBA/SWE/ 18L P/A/Own Plots కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9848226983. [H-793526]

కుల పట్టింపు లేదు/విడో/55y/Guntur/లెక్చరర్/ Own House Rents/Well Settled/పిల్లలు ఫుల్టీ అవకాశం ఏకైక వధువుకు Fc/Bc వరుడు కావలెను (పిల్లలున్నా Ok) ఫోన్: 7997175138. [H-793526]

2వ పెళ్ళి/రెడ్డి/కులప్రసక్తి లేదు/40y/PG/Govt ఆఫీసర్/ 3L P/M సొంత ఇల్లు+కారు పిల్లలు లేని కోట్ల ఆస్తి గల V. ఫెయిర్ వెల్‌సెటిల్ వధువుకు వరుడు కావలెను (పిల్లలున్నా & ఇల్లరికం Ok) ఫోన్: 7396213824. [H-793526]

రెడ్డి/25y/5'5/M.Tech/22L P/A/6 ఎ॥ ఫార్మ్ ల్యాండ్ Own House గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను ఫోన్: 9553652167. [H-793526]

క్రిస్టియన్ 2వపెళ్లి/ కులప్రసక్తి లేదు/ B.Tech/ SWE/ టీమ్‌లీడర్/75000/- pm /5'4" ఎత్తు/32 సం॥ల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [H-14034]

2వ పెళ్లి: 52yrs/ 60,000/- pm/ Own House/ 20 ఎ॥రాల వరి పొలాలు గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. ఇల్లరికం అయినా OK Ph: 9381250286 [H-14034]

యాదవ: B.Tech/(సివిల్)/ఏకైక కుమార్తె/ C.Govt. బ్యాంక్ P.O/ కెనరాబ్యాంక్/5'4" ఎత్తు/ 25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [H-14034]

రెండో పెళ్లి: 62y& 60y& 58Y& 56& 54Y& 53Y& 51y& 50y& 48y& 47y& 46y& 44y& 43y& 42y& 40y& 39y& 37y& 35y& 33y& 31y& 30y& 28y& 26y& 25y "మాసేవా" (Sinec: 1998). Ph/WA: Ph: 9291503949 [H-14034]

BC-C, 34, ఫెయిర్, డాక్టర్, MD, DM, న్యూరాలజీ, గవర్నమెంట్ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు MD, DM, IAS/IRS వరుడు కావలెను. నో క్యాస్ట్. ✆ 9848 775 773. [B-1263160]

SC-మాల, హిందూ 2nd మ్యారేజ్ వయస్సు 39 H-5'3" M-Tech., ప్రైవేట్ జాబ్, జీతం : 80 వేలు, వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయి కావలెను. (హిందూ (or) క్రిస్టియన్స్ పర్వాలేదు) ✆ : 77949 11019 [R-1151815]

వేదికలు



Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189438]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 [HA-14131]

మైత్రీ మ్యారేజ్ బ్యూరో. Only for Reddys 3Cr to 300 కోట్ల Matches చూడబడును. Fast Settlement Local/ Abroad/ Business. G.S.Reddy. Ph: 8019468462, 8897213126 [H-793430]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Anil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14030]

గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, యాత శ్రీశైవ, మా కస్టమర్లకు శ్రేయోభిలాషులకు, దీపావళి శుభాకాంక్షలు "శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో, DSNR, HYD వ్యవస్థాపకురాలు: స్వర్గీయ ఎస్.శారదా గౌడ్, ఎస్. రాములు గౌడ్ ఫోన్ 8790690309. [H-793526]

క్రిస్టియన్ మాల మాదిగ లేట్ మ్యారేజెస్ & సెకండ్ మ్యారేజెస్ వధూవరులకై సంప్ర: Ph: 8790016395 [H-14034]

Fast Settlement-పెళ్లి సంబంధాలు-అన్ని కులాలు-అన్ని ప్రాంతాలు. సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్ VIPవారికిPersonal Service చేస్తాము. పూర్ణ మ్యాట్రిమోని,తిరుపతి, Cont: 7093722724. [T-1969]

ఫ్రీ రిజిస్ట్రేషన్ యాప్‌ని డౌన్లోడ్ చేసుకొని మీకు నచ్చిన పెళ్ళి సంబంధం మీరే చూసుకోండి. www.rohinimarriagelines.com ✆ 94418 29644, 98490 58673, 94407 85888 (W) [B-950]

★

కుల పట్టింపులు లేని 1,2 & Late వరునికి / వధువునకు & ఇంకా పెళ్లికాని (రెడ్డి కులం) వరులకు & పేదింటి వధువులకు పెళ్లి సంబంధాలు చూడడం మా ప్రత్యేకత. Ph: 8019965137 / 8121065137 [H-788389]

ఓ ఓటరూ మేలుకో!

చైతన్యయాత్ర చేపట్టిన ఉపాధ్యాయుడు



బైక్‌పై బయలుదేరిన ఉపాధ్యాయుడు వెంకటేశ్

ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ సత్తుపల్లి గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కంభంపాటి వెంకటేశ్ చైతన్యయాత్ర చేపట్టారు. టీషర్ట్, టోపీ, జెండాలకు ఓటు విలువ తెలిసే గుర్తులను ముద్రించుకున్న ఆయన శనివారం మోటార్ సైకిల్‌పై జిల్లా యాత్రకు బయలుదేరారు. మైక్ ద్వారా ఓటు హక్కు ఆవశ్యకతను వివరిస్తూ వెంకటేశ్ ముందుకు సాగుతున్నారు. – సత్తుపల్లిటౌన్

జిల్లా వార్తలు

రామయ్యను దర్శించుకున్న ఎన్నికల పరిశీలకులు



ఆలయ ప్రాంగణంలో ఎన్నికల పరిశీలకులు

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఎన్నికల పరిశీలకులు అజయ్ లాల్ సింగ్, బాబురాయ్ శనివారం దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు చేయగా, పండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

సాహిత్య అకాడమీ చైర్మన్ పరామర్శ



రంగారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌరీశంకర్

దమ్మపేట: సచివాలయం స్పెషల్ పోలీస్ కమాండెంట్ నరుకుళ్ల త్రినాథ్, ఆయన కుటుంబ సభ్యులను తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ శనివారం పరామర్శించారు. ఇటీవల త్రినాథ్ తండ్రి రంగారావు అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి స్వగ్రామమైన దమ్మపేట మండలం నాచారం వచ్చిన గౌరీశంకర్ తదితరులు రంగారావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి శివాలయ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్కేటింగ్ జట్ల ఎంపిక

ఖమ్మంస్పోర్ట్స్: జిల్లా పాఠశాల క్రీడల సంఘం ఆధ్వర్యాన ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయి అండర్–11, 14, 17 బాలబాలికల స్కేటింగ్ జట్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన పోటీలకు 40 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరిలో ప్రతిభ కనబర్చిన వారితో రంగారెడ్డి జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కె.నర్సింహారావు, స్కేటింగ్ కోచ్ కె.సురేశ్ తెలిపారు. అండర్–11 బాలుర జట్టుకు ధర్మిక్, జైత్రేశ్, గీతిక్‌నాయక్, వివన్ శ్రేయాస్, బాలికల జట్టుకు సమ్రిన్, చాతుర్య, సహానా, వ్యూహిత, అండర్–14 బాలుర జట్టుకు ఫాల్గుణ, మిథిలేశ్, బాలికల జట్టుకు సఫా, ఉజ్వలరాం, తేజస్విని, అండర్–17 బాలుర జట్టుకు నందగోపాల్, మోహన్ సాయి, రోహిత్, బాలికల జట్టుకు హాలయ్య, అమూల్యను ఎంపిక చేశామని వెల్లడించారు.

సమన్వయంతో పనిచేద్దాం



పాసెన్నికల్‌లోని కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై సూచనలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు సతేంద్రసింగ్, పక్కన ఖమ్మం కలెక్టర్ గౌతమ్, సీపీ వారియర్

- నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి
- అధికారులతో సమీక్షలో ఖమ్మం జిల్లా పరిశీలకులు

ఖమ్మంసహకారనగర్: ఖమ్మం జిల్లావ్యాప్తంగా స్వేచ్ఛాయుత వాతావరణంతో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా ఉద్యోగులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన పరిశీలకుడు సత్యేంద్రసింగ్, తుషార్ కాంత మహంతి, కానారామ్ సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్‌తో కలిసి రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో వారు పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పరిశీలకుడు మాట్లాడుతూ.. ఎక్కడ కూడా ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తే సమస్యలు తలెత్తవని చెప్పారు. అంతేకాకుండా పోలింగ్ శాతం పెరిగే ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైన చోట అదనపు బలగాలను ఏర్పాటు చేసుకోవాలని, బ్యాంకు ఖాతాల ద్వారా ఎక్కువ మొత్తంలో జరిగే లావాదేవీలు, వైన్స్‌లో విక్రయాలను పరిశీలించాలని తెలిపారు. తొలుత కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లకు హోమ్ ఓటింగ్ కోసం ఏర్పాట్లు చేశామని చెప్పారు. నూతనంగా ఓటుహక్కు నమోదు చేసుకున్న వారికి పోస్ట్ ద్వారా గుర్తింపు కార్డులు చేరవేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 390 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించగా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలన

ఖమ్మంరూరల్: ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కోసం జరుగుతున్న ఏర్పాట్లను సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సతేంద్రసింగ్, కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీసు కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంలు భద్రపరిచేందుకు సిద్ధమైన స్ట్రాంగ్‌రూంల్లో పలుమార్పులు సూచించారు. ఆ తర్వాత ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేయాల్సిన టేబుళ్లు, ఇతర ఏర్పాట్లపై చర్చించారు. సమావేశాల్లో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్‌సురభి, అసిస్టెంట్ మయాంక్‌సింగ్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్, అదనపు డీసీపీ ప్రసాద్‌రావు, సర్వే అండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసులు, ఆర్డీఓలు గణేశ్, అశోక్‌చక్రవర్తి, ఎస్డీసీ ఎం.రాజేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారి సుమ, ఆర్‌అండ్‌బీ అధికారులు శ్యాంప్రసాద్, విశ్వనాథ్ ఏసీపీలు గణేశ్, బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తేదీ గుర్తుందిగా!



కలెక్టర్, అదనపు కలెక్టర్ తదితరుల వాహనాలపై స్టిక్కర్లు

ఓటు హక్కు ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించిన ఖమ్మం జిల్లా అధికార యంత్రాంగం ఇప్పుడు ఓటర్లు అంతా పోలింగ్ స్టేషన్లకు వచ్చేలా అవగాహన కల్పిస్తోంది. ఇందులో భాగంగా పోలింగ్ జరగనున్న నవంబర్ 30వ తేదీ అందరికీ గుర్తుండేలా 'ఓట్ నవంబర్ 30' అనే క్యాప్షన్‌తో స్టిక్కర్లు ముద్రించారు. వీటిని కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్‌తో పాటు జిల్లాకు వచ్చిన పరిశీలకుల వాహనాలకు వేశారు. అలాగే, జిల్లాలోని వివిధ శాఖల అధికారుల వాహనాలకు సైతం స్టిక్కర్లు వేయగా.. అంతా ఆసక్తిగా తిలకిస్తున్నారు. – ఖమ్మంసహకారనగర్

అభివృద్ధి ఘనత సీఎం కేసీఆర్‌దే..

రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారధిరెడ్డి

సత్తుపల్లిరూరల్: ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గానికి రూ.వందల కోట్ల నిధులు సాధించి అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యదేనని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారధిరెడ్డి తెలిపారు. సత్తుపల్లి మండలం సదాశివునిపేట, నారాయణపురం, సిద్దారం, గౌరిగూడెం, కొత్తూరుల్లో శనివారం జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే సండ్రతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలో ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందాయనే విషయాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సమావేశాల్లో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, నాయకులు ఓగ్గు విజయలక్ష్మి, తుంబూరు సరస్వతి, నల్లంటి ఉదయలక్ష్మి, రంగారెడ్డి, డి.వెంకటరెడ్డి, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, తుంబూరు దామోదర్‌రెడ్డి, యాగంటి శ్రీనివాసరావు, దాసరి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ పార్థసారధిరెడ్డి

స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతపై ఆరా

మణుగూరురూరల్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యాన పినపాక అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మణుగూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాల స్ట్రాంగ్‌రూంలో ఈవీఎం, వీవీ ప్యాట్లు భద్రపర్చారు. ఈ సందర్భంగా అక్కడ భద్రత ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకుడు స్వపన్ సర్కార్, భద్రాచలం ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్ శనివారం పరిశీలించారు. భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురుకావొద్దని, 24 గంటలు సిబ్బంది పక్కాగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆ తర్వాత మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, అధికారి రాఘవరెడ్డితో పలు అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు.



స్ట్రాంగ్‌రూం వద్ద వివరాలు ఆరాతీస్తున్న స్వపన్ సర్కార్

చర్ల మండలం ఆర్.కొత్తగూడెంలో వరికోత కోస్తున్న యంత్రం



అటు కోతలు.. ఇటు నారుమళ్లు!

ఖరీఫ్‌లో వరి సాగు చేసిన రైతులు కోతలు ప్రారంభించారు. జూన్, జూలైల్లో నాట్లు వేసిన రైతులకు చెందిన పంట చేతికి వస్తుండడంతో యంత్రాలతో కోతలు చేపట్టారు. చర్ల మండలంలోని పెద్దిపల్లి, జెట్టిగూడెం, లింగాల, గొమ్ముగూడెం, జీపీపల్లి, వీరాపురం తదితర ప్రాంతాల్లో వరి కోతలు కొనసాగుతున్నాయి. అయితే, రైతులు నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో రబీ సాగు కోసం వరి నారు మళ్లను సైతం సిద్ధం చేస్తున్నారు. – చర్ల



సత్యనారాయణపురంలో సిద్ధం చేస్తున్న నారుమళ్లు

తగ్గుతున్న తాలిపేరు నీటిమట్టం

సాగుకు పొదుపుగా వాడుకోవాలని అధికారుల సూచన

చర్ల: భద్రాద్రి జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు మధ్య తరహా ప్రాజెక్టులో నీటిమట్టం రోజురోజుకూ తగ్గుతోంది. ఖరీఫ్‌లో ప్రాజెక్టు పరిధిలోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో మూడు జోన్ల పరిధిలో అధికారికంగా 24,700 ఎకరాలకు, అనధికారికంగా మరో 10 వేల ఎకరాలకు సాగునీరు విడుదల చేస్తున్నారు. ఇక రబీలో రొటేషన్ పద్ధతిపై రెండో జోన్‌లోని చర్ల మండలంలోని కుదునూరు సమీపాన కెనాల్ నుంచి దుమ్ముగూడెం మండలంలోని నడికుడి వరకు సాగునీరు విడుదల చేయాల్సి ఉంటుంది. అయితే, ఖరీఫ్‌లో రైతులు వరినార్లు ఆలస్యంగా వేయడం, వర్షాలు అంతగా లేకపోవడంతో ప్రాజెక్టు నీటి ఆధారంగానే సాగు చేశారు. దీనికి తోడు ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్‌ఫ్లో లేక ప్రాజెక్టులో నీటిమట్టం రోజురోజుకూ తగ్గుతోంది. ప్రస్తుతం తాలిపేరులో 73.66 మీటర్లుగా నీటిమట్టం నమోదు కాగా, కుడి, ఎడమ ప్రధాన కాల్వల ద్వారా విడుదల చేస్తున్న నీటిని పొదుపుగా వాడుకోవాలంటూ అధికారులు సూచించారు. అయితే, పరిస్థితి ఇలాగే కొనసాగితే రబీ పంటల సాగుకు నీటి విడుదల కష్టమేనని తెలుస్తోంది.



తాలిపేరు ప్రాజెక్టులో నీరు